# సదేహం సుకుమార్

"రాజేష్"



"సుజా! నీకోసం కమల్‌హాసన్ వచ్చాడేవ్!" అన్న కేకతో అక్కడే మంచంమీద పడుకొని ఏదో పుస్తకం తిరగేస్తున్న సురేఖ తన రూంమేట్సు అయిన రాణి, సుజలను ఓసారి చూసి మళ్ళీ పుస్తకంలోకి చూపులు మరల్చుకుంది.

"నిజం!... లేక నన్ను ఫూల్‌ని చెయ్యడానికా?"

"అబద్ధం ఎందుకు చెప్తానే తల్లీ! కావలిస్తే ఒక్కసారి క్రిందకి వెళ్ళి చూసిరా! రాకపోయివుంటే అప్పుడు చెప్ప... వెళ్ళు. వెళ్ళు. పాపం! ఎంతసేపని వెయిట్ చెయ్యగలడు మానవుడు!" రాణి తొందరచేసింది.

సుజాత త్వరత్వరగా ఆ చీర విప్పేసి, ఇంకో నైలెక్సుచీర కట్టుకొని, మొహానికి చకచకా క్రీమూ, పౌడరూ రాసుకొని, ముంగురుల్ని అలా సర్దుకొని, అద్దంలో అలా చూసుకుంటూనే గబగబా చెప్పులేసుకొని గుమ్మం దాటిపోయింది

మామూలు టైములో అయితే ఆ అలంకరణకు కనీసం అర్ధగంటయినా పడుతుంది

సుజాత వెళ్ళిపోయాక రేఖను చూసి చిన్నగా నవ్వింది రాణి.

"మన సుజ బాయ్‌ఫ్రెండు!" అంది.

సుజ, సురేఖ యిద్దరూ ప్రీవియస్ యం యస్సీ. స్టూడెంట్లు. సుజది సైకాలజీ అయితే రేఖది జువాలజీ. రాణి ఫైనలియరు హిస్టరీ స్టూడెంటు. సుజ తెల్లగా, అందంగా వుంటుంది. కొంచెం పొట్టి. రాణి మంచి పొడగరి. కాస్త నలుపైనా మంచి ఆకర్షణీయమైన మొహం.

"చూస్తూనే సుజాత అందం కొట్టవచ్చినట్లు కన్పిస్తుందిగానీ రాణిని పరిశీలనగా చూసి, కొంచెం స్నేహం అలవరచుకొని పదే పదే చూస్తుంటే, రాణిలో ఏదో ప్రత్యేకమైన అందం వున్నట్లే కన్పిస్తుంది" అనుకుంది రేఖ వాళ్ళిద్దరి గురించే ఆలోచిస్తూ.

యూనివర్సిటీ తెరిచి పదిహేనురోజులయిపోయినా, అంతకుముందురోజే వచ్చి చేరింది సురేఖ కాబట్టి యింకా వాళ్ళిద్దరితో అంత చనువుగా మెలగలేకపోతూంది. క్రొత్తగా ఫీలవుతూంది

పుస్తకాలు సర్దుకుంటూ రాణి కూడ సురేఖ గురించే ఆలోచింపసాగింది.

"సుజాతే అందమైనదనుకుంటే సురేఖ సుజాతకు ఏ విషయంలోనూ తీసిపోనట్లు కన్పిస్తూంది నిజం చెప్పాలంటే సుజాత కంటే సురేఖనే అందమైనది బాపు బొమ్మలా చక్కగా వుంది" అనుకుంది

వారంరోజులు గడిచిపోయాయి

సురేఖకు క్రొత్తపోయి అందరితో స్నేహం అయ్యింది.

సాయంత్రం అయిదు అవుతూనే ముగ్గురూ చక్కగా తయారయి గలగలా కబుర్లు చెప్పుకుంటూ యూనివర్సిటీ కాంపస్ రోడ్లమీద అలా షికారెళ్తుంటారు మధ్యలో రోడ్డుమీద ఏ అబ్బాయిని ఒంటరిగా చూసినా చక్కగా పేర్లుపెట్టేసి, ఏదో ఒక కామెంటు చెయ్యకుండా వదలదు రాణి

రాణికి యూనివర్సిటీలో "మగరాయుడు గారు", "ఫైర్ బాంబ్" అన్న పేర్లు ముద్దుగా పెట్టుకున్నారని అప్పుడప్పుడో సుజాత చెప్పింది సురేఖకు

ఉన్నట్లుండి రాణి అడిగింది

"ఏమిటోయ్ సుజా! నిన్న విజిటర్స్ డే కదా! నీ కమల్‌హాసన్ వచ్చినట్లులేదే!" అంది

"అవును! రాలేదు." సుజాత మామూలుగానే చెప్పినా, అదేదో బాధ ధ్వనించినట్లనిపించింది రాణికి.

"ఫర్వాలేదు డోంట్‌వర్రీ మైడియర్! స్పోర్టివ్‌గా తీసుకోవాలి యిలాంటి విషయాల్ని ఎల్లుండి వస్తాడేమోలే." అంది.

"నేనేం వర్రీ కావడంలేదు" తేలిగ్గానే అంది సుజాత

"కమల్‌హాసన్ ఎవరు?" అడిగింది సురేఖ

నవ్వింది రాణి

"ఇంకొన్నాళ్ళు ఓపికపట్టవోయ్! నీఅంతకు నువ్వే తెలుసుకుంటావు ఆ హీరో గురించి తొందర్లో నువ్వు తెలుసుకునేంతవరకు యెందుకు? ఈసారి కన్పించినప్పుడు చూపిస్తాలే" అంది రాణి

సుజాత నవ్వింది చిన్నగా.

ఆ మరుసటి ఆదివారం సుజాత తన ఫ్యామిలి మెంబరు ఎవరో వస్తే మార్నింగ్‌షో కెళ్ళింది సాయంత్రంవరకూ రాదు

అతినిశ్శబ్దంగా వున్న వాతావరణంలో వున్నట్లుండి ఒక మోటారుసైకిలు శబ్దం పెద్దగా విన్పించింది

వులిక్కిపడి లేచి కూర్చుంది రాణి

"సుకుమార్ వచ్చినట్లున్నాడే!... సుజా లేదే!" సురేఖకు చెప్పినట్లుగా పెద్దగానే అంది

"సుకుమార్ ఎవరు?" వులిక్కిపడింది సురేఖ.

నవ్వింది రాణి

"అతనే కమల్‌హాసన్! అసలు పేరు సుకుమార్‌లే. కాస్త పోలికలు అలా వుంటాయని ఆ పేరు పెట్టాం."

సురేఖ కూడ నవ్వింది

"చాల షోకిల్లారాయుడులే. ఇక్కడే బి. యల్. ఫైనల్ చదువుతున్నాడు"

కొద్దిసేపయ్యాక మళ్ళీ రాణినే అంది

"నీకు చూపిస్తానన్నాను కదూ! పద వెళ్దాం."

"వద్దు వద్దు అతన్నేం చూసేది వుంది?" గాభరాగా అంది సురేఖ

"అదొక గ్లామర్ లేవోయ్! అతగాణ్ణి చూసినంత మాత్రాన మన పాతివ్రత్యం ఏం భంగపడిపోదు ప్రొద్దుట్నుండి రూములో వుండి బోరు కొట్టేస్తూంది. అలా తిరిగినట్లు కూడ వుంటుంది బయల్దేరు." అంటూ చీర కుచ్చెళ్ళు సర్దుకొని అద్దం ముందు కూర్చుంది

ఇద్దరూ మొహానికి యింత పౌడరు రాసుకొని, తిలకం దిద్దుకొని మెల్లిగా బయటికి వచ్చారు

తనను చూస్తూనే సుజ గురించి అడుగుతాడని, లేదని చెప్పాల్సి వస్తుందని, పైగా సుజ సినిమా నుంచి వచ్చాక సుకుమార్ వచ్చి వెళ్ళాడని తెలిస్తే ఎలా ఫీలవుతుందో వూహించుకుంటూ

ఎయిటికి వచ్చి, మెట్లు దిగుతున్న రాణి షాక్ తిన్నట్లు ఆగిపోయింది.

కొద్ది దూరంలో వున్న వేపచెట్టు క్రింద షోగ్గా నిల్చుని సిగరెట్ కాలుస్తూ లీనాతో మాట్లాడుతున్నాడు సుకుమార్

ఇదంతా ఏం గమనించని సురేఖ అడుగు వేసి దాటిపోతూవుంటే మెల్లిగా చెయ్యి పట్టుకుంది రాణి

''అదో ఆ చెట్టుక్రింది బ్లూ బెల్ బాటమ్ లేదూ! ఆ అమ్మాయితో మాట్లాడుతున్నాడే. అతనే!'' అటు చూడకుండానే చాల మెల్లిగా చెప్పింది రాణి.

మంచి ఒడ్డూ పొడవులో, పసిమిమేని ఛాయలో, నొక్కుని వుంగరాల జుత్తుతో, అందంగా ఏ అమ్మాయినైనా యిట్టే ఆకర్షించే విధంగా వున్నాడు ఆ అబ్బాయి

లీనా కూడ కర్చీఫ్ చివర్లని మునిపంటితో కొరుకుతూ, మెలికలు తిరిగిపోతూ, అనవసరంగా చిన్నగా నవ్వేస్తూ, గునుస్తూ మాట్లాడేస్తోంది.

నవ్వుకుంది సురేఖ.

''వీళ్లేనా బాయ్‌ఫ్రండ్సు, గర్ల్‌ఫ్రండ్సు!'' అనుకొని విచిత్రంగా చూసినట్లే చూసి నవ్వేసుకుంది.

ముందుకు అడుగులేస్తూవుంటే అడిగింది రాణి.

''చూశావా?''

''వూఁ!''

''ఎలా వున్నాడు?''

''ఫర్వాలేదు! బాగానే వున్నాడు.''

గట్టిగా నవ్వింది రాణి

''ఫర్వాలేదా?!... వెళ్లి హాస్టల్లో ఏ అమ్మాయినైనా అడుగు. చెప్తారు. అతనెంత అందగాడో! నిజం చెప్పాలంటే అతనంటే వీళ్లకు ఒక విధమైన పిచ్చి!''

''నీకు లేదా?''

గలగలా నవ్వేసింది రాణి

''నాకా?!... ఏమో సురేఖా! నాకు యీ బాయ్ ఫ్రండ్సు గర్ల్‌ఫ్రండ్సు మీద నమ్మకం లేదు. అంతెందుకు యీ ఫ్రెండ్షిప్ అన్నీ యిక్కడ వున్నంతవరకే. రేపు అతనెవరో, వీళ్లెవరో! వాళ్ల కట్నాలు తీసుకొని ఏ మేనమామ కూతుర్నో, లేకపోతే పెద్దమొత్తం కట్నాలిచ్చే ఏ ఆఫీసర్ల అమ్మాయిల్నో పెళ్లి చేసుకొని వీళ్లు సెటిలయిపోయి పెద్దమనుషు లయిపోతారు. ఇక అమ్మాయిలంటావా?!. వాళ్లూ అంతే! తల్లిదండ్రులు కుదిర్చిన సంబంధాన్ని బుద్ధిగా ఒప్పేసుకొని ఏ డాక్టరుచేతో, ఏ యింజనీరుచేతో తాళి కట్టేయించుకుంటారు ఆ తర్వాత సిన్సియర్‌గా సంసారాలు అంతే.''

అదీ నిజమేననిపించింది సురేఖకు

సుకుమార్‌ను చూసినప్పట్నుంచీ అతణ్ణి యెక్కడో చూసినట్లే అన్పిస్తోంది చాల పరిచితమైన మొహంలా వుంది కాని అతణ్ణి యెక్కడ చూసిందో మాత్రం గుర్తుకురావడం లేదు ఆలోచిస్తూ వుండిపోయింది



# సురేఖా సుకుమార్

అలాగే ఓ రెండు నెలలు గడిచిపోయాయి

ఆరోజు యూనివర్సిటీలో ఏదో ఇంగ్లీషు పిక్చరు బెనిఫిట్‌షో పెట్టారు చూడదలచినవాళ్లు అయిదురూపాయలు టికెట్టుకొని చూడొచ్చు

మధ్యాహ్నం లైబ్రరీలోనుంచి ఏదో పుస్తకం తీసుకొని యివతలికి వస్తున్న సురేఖ యెదురుగా నిల్చున్న అతన్ని చూస్తూనే ఉలిక్కిపడింది

సుకుమార్!

చిన్నగా నవ్వాడు.

''బెనిఫిట్ షో వుందని తెలుసుకదండీ! మీ పేరుమీద ఓ టికెట్టు కట్‌చెయ్యాలనుకుంటున్నాను మిస్!'' చాల స్టయిలుగా చెప్పాడు

అతణ్ణి చూస్తూనే సురేఖ మస్తిష్కంలో అన్ని రోజుల్నుంచి ఆలోచిస్తున్నదానికి యిట్టే పరిష్కారం దొరికినట్లనిపించింది.

''నిశ్చయంగా అతగాడే అయ్యుండాలి పేరు కూడ అదే. సందేహంలేదు.'' అనుకుంది.

మాటాపలుకూ లేకుండా అంత ధైర్యంగా, అదీ యూనివర్సిటీ నడిరోడ్డులో తనను చూస్తూ అల్లాగే నిల్చుండిపోయిన సురేఖను చూసి యిబ్బందిగా ఫీలయ్యాడు సుకుమార్.

''ఏమండీ! కట్‌చెయ్యమంటారా?''

ఉలిక్కిపడింది సురేఖ

''ఏమిటీ?''

ఆశ్చర్యపోయాడు సుకుమార్, యీ అమ్మాయికి యింత పరధ్యాస మేమిటా అని.

''అదేనండీ! బెనిఫిట్‌షోకోసం టికెట్టు...''

''అంటే మీరు టికెట్లు అమ్మడానికి వచ్చారా?''

విషయం అదే అయినా, ప్రశ్న వేసే రీతి బాగాలేదనిపించింది సుకుమార్‌కు.

చిన్నగా నవ్వాడు

''యస్ యస్!''

''సారీ ప్లీజ్! ఆ పిక్చరు యిదివరకే ఓసారి చూసేశాను పైగా ఇంగ్లీషు సినిమాలంటె నాకు యెక్కడలేని తలనొప్పి! ఏమనుకోకండి.'' ముందుకు కదిలింది.

''మీరు చూడాలన్నంత బలవంతమేమీలేదు మిస్! జస్ట్ టికెట్ కొంటే చాలు.' ప్రక్కనే నడుస్తూ చెప్పాడు సుకుమార్.

ఆ క్షణం ఆగి ఏమనుకుందో మరి ''అల్లాగే!'' అంది.

సుకుమార్ యెల్లాగైతేనేం జయించానన్న సంతోషంతో త్వరగా టికెట్‌బుక్ తీసి ఒకటి చించి యిచ్చాడు

సురేఖ పర్సులో నుంచి అయిదురూపాయల నోటు తీసి టికెట్‌తో కలిపి యిచ్చేసింది.

''టికెట్ మీదగ్గరే వుంచండి! నాదగ్గర వుంటే అనవసరంగా వేస్టు అవుతూందే అని అదొక బాధ పైగా మా ఫ్రెండ్సు దగ్గరికెళ్లి ''నువ్వెళ్లవే, నువ్వెళ్లవే'' అని బ్రతిమాలలేను మీ బాయిస్‌కి బోలెడు ఫ్రండ్సు వుంటారుకదా ఎవరికో ఒకరికి యిచ్చెయ్యండి. వస్తాను థ్యాంక్సు'' వడివడిగా వెళ్లిపోయింది సురేఖ

వెనకే బొమ్మలా చేతిలో అయిదురూపాయల నోటు, టికెట్టుతో నిల్చుండిపోయిన సుకుమార్ డౌన్ యినసల్టుగా ఫీలయ్యాడు.

అంతవరకు అక్కడే చెట్లక్రింద తచ్చాడుతున్న సుకుమార్ మిత్రబృందం వచ్చి సానుభూతిగా భుజంమీద చెయ్యివేసింది.

''డోంట్ వర్రీ! అయినా ఆ అమ్మాయికి చాల టెక్కులాపుందే'' అబ్బాయిలందరూ కలిసి సురేఖమీద వ్యాఖ్యానాలు చేస్తుంటే సుకుమార్ వినీవిననట్లే ఇంత చిర్నవ్వు మొహానికి పులుముకొని ''నాకు పనుందోయ్! వస్తాను!'' అని అక్కడే ఓ వార చెట్టుక్రింద నిల్పివున్న మోటారుసైకిల్‌ను స్టార్టుచేసి వెళ్లిపోయాడు

కళ్లకు రోడ్డు, మనుషులు ఏం కన్పించటం లేదు. అసలు రూముకు యెలా వచ్చిపడ్డాడోకూడ తెలియదు.

మంచంమీద అసహనంగా పడిపోయిన సుకుమార్ కళ్లముందు సురేఖే కన్పించసాగింది

''నిన్నగాక మొన్న వచ్చిన అమ్మాయికి, అదీ ప్రీవియస్ చదివే అమ్మాయికి అంత గర్వం ఏమిటీ?... అయినా తనదే బుద్ధి తక్కువ తనంటే పడిచచ్చే యింతమంది అమ్మాయిలు వుండగా కావాలని మొదటి టికెట్టు సురేఖకే యివ్వాలని ఎంత ఆశపడ్డాడో అంత బాగా శాస్తి జరిగింది. అయినా యీ రెండేళ్లుగా యింత మంది అమ్మాయిల్ని ఆకర్షించిన తన రూపం, తన డ్రస్సులు, మోటారుసైకిలు యీ అమ్మాయిని ఆకర్షించలేదేం?...'' తను అనుకున్న దాంట్లో వూహ వచ్చింతర్వాత మొట్టమొదటి సారిగా ఓడిపోయిన సుకుమార్ చాల అప్‌సెట్ అయ్యాడనే చెప్పొచ్చు.

సురేఖ మరీ మిస్ యూనివర్సిటీ కాకపోయినా, చూడ్డానికి అందంగా, నాజుగ్గానే వుంటుంది ఎవరితోనైనాసరే మరీ కలివిడిగా వుండదు. ఈ విషయాలన్నీ మిగతా ఫ్రండ్సు ద్వారా విని వున్నాడు కాబట్టే ఆ అమ్మాయితో ఎల్లాగైనా పరిచయం పెంచుకోవాలనుకున్నాడు పరిచయం కోసం వేసిన మొదటి మెట్టే కూలిపోయింది.

ఆలోచించేకొద్దీ మరీ యింత చిన్న విషయానికి అంత బుర్ర బద్దలు కొట్టుకోవడం బాగా లేదనిపించింది.

సాయంత్రం అవుతూవుంటే లేచి, ట్రిమ్‌గా తయారయి, మోటారుసైకిల్‌ను తీసుకొని బయటికి వచ్చాడు

* * *

సాయంత్రం రాణి క్లాసు నుంచి రూం కొస్తూనే పుస్తకాలని టేబిల్‌మీద పడేసి, గట్టిగా చప్పట్లు కొట్టింది

మధ్యాహ్నం ఒక పీరియడు వుండే రూము కొచ్చేసి ఏదో మ్యాగజైను చూస్తూ పడుకున్న సురేఖ, అటువైపు కుర్చీలో కూర్చొని ఏదో వ్రాసుకుంటున్న సుజ యిద్దరూ యిటు తిరిగారు

'బ్రేవ్ గర్ల్! కంగ్రాచ్యులేషన్స్!! ఏం హాట్ న్యూస్ సృష్టించావోయ్ సురేఖా! యూనివర్సిటీ అంతా అట్టుడికిపోతోంది పో!''

[32వ పేజీ చూడండి]

# ప్రశ్నావళి

హెచ్. జి - కోటగిరి

ఆడది గొప్పదా ? మగవాడు గొప్పవాడా ?

★ ఎవర్తూ గొప్పవారు కాదు — ఒకరు లేక ఇంకొకరు సంపూర్ణమైన వ్యక్తి కాదు కనుక !

జి. బి ఎమ్. వల్లేరుపాలెం

పెద్దకొడుకు కూడా తండ్రిలాగా తాగుబోతై పోతాడా? అలా అయితే ఈ సంసారాన్ని వదిలిపెట్టి ఆశ్రమంలో చేరుదామనుకుంటున్నాను.

★ అది పిరికితనం చిన్నతనంనుంచీ పిల్లలకి తల్లి తండ్రి మీద గౌరవం వుండేలా చూసుకోవాలి. అది కోల్పోయిన తండ్రిని ఖాతరు చేయరు పిల్లలు. ఆ తండ్రి కనీసం మనిషిగానైనా చూడని తల్లిని యింకెందుకు గౌరవిస్తారు ? తల్లి చిన్నతనంనుంచీ క్రమశిక్షణతో పెంచి — కొట్టవలసినప్పుడుకొట్టి ముద్దుచేయవలసినప్పుడు ముద్దుచేస్తే — ఏ పిల్లలూ ఇలా తయారవరు. ఇంట్లో ఆడదానికి గౌరవం యివ్వకపోవడంవల్ల వచ్చిన విషమస్థితి ఇది. దీన్ని పట్టుపట్టి మార్చే ప్రయత్నం చేయాలి. ఇప్పటికేనా మునిగిపోయినది లేదన్న ధైర్యం కూడకట్టుకోవాలి. ఒక్కసారి శక్తి స్వరూపం చూపెట్టి — పుత్రరత్నానికి కనువిప్పు కల్గించండి; లేదా బయటికిపోయి బ్రతకమనండి !

ఎ ఆర్. — బరంపురం

మిమ్మల్ని నేను అభిమానిస్తాను. కాని 'నీవల్ల నా పెళ్లాం చెడిపోతుంది' అనే పురుషునికి ఏం జవాబిస్తారు ?

★ తుమ్మితే ఊడే ముక్కులా ఆ పెళ్ళాన్ని పట్టుకు వేలాడ్డం ఎందుకంటాను ?! వెన్నెముక లేని ఆడదన్నా మగవాడన్నా నాకాట్టే గౌరవంలేదు.

బి వి. ఆర్. — కాకినాడ

కాలం ఎందుకు మన కిష్టంలేనప్పుడు గడిచిపోతూవుంటుంది ?

★ అదే దాని లక్షణం ! కాలం, ఎక్కువ భాగం మనం బాగా చేయనప్పుడు, యింకాస్త భాగం ఏం చేయనప్పుడు, మిగిలినది కాస్తా — కూడనిపని చేస్తూన్నప్పుడూ గడిచిపోతూ వుంటుంది ! !

డి ఎస్ ఎస్. — కడప

మీకు వంటింటి కబుర్లు చెత్త జవాబులు తప్ప విజ్ఞానం వినోదం కల్గించే భావాలు కల్గవా ?

★ శ్రీనివాసా ! ఎందుకు కల్గవు బాబూ, కల్గుతాయి వాటిని ద్వంద్వార్థపూరిత సంభాషణలుగానూ, వినోదం కోసం జయమాలిని నాట్యంగానూ మార్చుకోవచ్చు ఎప్పటికేనా అని దాచి

---

అంటూ వచ్చి సురేఖ ప్రక్కనే మంచంమీద సర్దుకోని కూర్చుంది రాణి.

"హాట్ న్యూసా !... నేనా ?!..." రాణి ఏ విషయం గురించి చెప్తూందో కొద్దిగా వూహించగల్గినా, ఏం తెలియనట్లే మొహం పెట్టింది సురేఖ

"యింక చాల్లేవోయ్ నీ అమాయకత్వం ! కమల్‌హసన్‌ని మూడు చెరువుల నీళ్ళు త్రాగించింది కాక ఏం తెలియనట్లు యిదొక పోజా."

"అసలేమయ్యిందీ ?" సుజా అడిగింది.

రాణి సవిస్తరంగా విశదీకరించి, "అంతేకదూ సురేఖా !" అంది.

"చాలా బాగా బుద్ధి చెప్పావు. అల్లాంటి వాళ్ళకు అల్లాగే కావాలి" కసిగా అంది సుజ.

మనసులో సురేఖ అంటే ఒక విధమైన జెలసీకూడ వుంది

నవ్వేసింది సురేఖ

"నేనేం కావాలని చెయ్యలేదు. అతనంటే నా కెటువంటి అభిప్రాయమూ లేదు. అతను కాక యింకెవరు వచ్చినా యిలాగే ప్రవర్తించేదానిని పాపం ! అతను సుకుమార్ అయిపోయాడు కాబట్టే ఆ న్యూస్ అంత హాట్ అయిపోయింది" అంది నిదానంగా

రాత్రి పడుకుంటే మాత్రం నిద్ర రాలేదు

మాటిమాటికీ సుకుమార్, ఆ రోజు జరిగిన సంఘటనే గుర్తుకు వస్తూంది దగ్గర దగ్గర మూడేళ్లకు ముందు శేఖరంగారన్న మాటలు కూడ గుర్తుకు వస్తున్నాయి

అవే ఆలోచిస్తూ ఏ మధ్య రాత్రో నిద్ర పోయింది సురేఖ

సుకుమార్ కూడ అంతే ! ఎంత తనను తాను సముదాయించుకుందామన్నా సురేఖ చూపిన నిరసన, చేసిన యిన్‌సల్ట్ మరీ మరీ జ్ఞాపకం వచ్చి ఆ రాత్రి నిద్రకు దూరం చేశాయి

దాదాపు యింకో మూడు నెలలు గడిచి పోయాయి

అప్పటికి ఆ సంగతి చాల పాతబడిపోయింది

ఆ రోజు మెయిన్ బిల్డింగ్ కెళ్లి ప్రక్కనున్న స్వర్ణతో కలిసి త్వరత్వరగా మెట్లు దిగసాగింది సురేఖ నెక్స్ట్ పీరియడుకు టయిము అవుతూందన్న ఆత్రుతతో కాళ్లకు చీర అడ్డంపడి ఒక్కసారిగా తూలింది. కళ్లకు అంతా చీకటిగా అయిపోయింది అంతలో ఏమయ్యిందో తెలియదు రెండు మూడు మెట్లు క్రిందకు దొర్లినట్లే గుర్తు "స్వర్ణా ! అబ్బా !" అంటూనే వుంది. చప్పున బలమైన చేతులు గట్టిగా పట్టుకున్నట్లనిపించింది. తన్ను తాను నిలద్రొక్కుకొని కళ్ళు తెరవడానికి అయిదు నిముషాలు పట్టింది.

కళ్ళు తెరవంగానే మొదట కన్పించింది సుకుమార్ !

రెండు చేతుల్తో తన భుజాల్ని గుచ్చిపట్టి ఆత్రుతగా చూస్తున్నాడు.

పక్కనే స్వర్ణ వుంది.

"ఏమయ్యింది సురేఖా ?" అని అడుగుతూంది.

మెల్లగా సుకుమార్ చేతుల్లోంచి విడిపించుకోని "ఏమీ అవలేదు వూర్కే కొంచెం కళ్లు తిరిగాయి అంతే !" అంటూ చిన్నగా నవ్వేస్తూ ముందుకు అడుగు వెయ్యబోయింది కాలిమడమలో ఏదో కలుక్కుమన్నట్లయి "అబ్బా !" అంది ఎంత ప్రయత్నించినా ముందుకు అడుగు వెయ్యలేకపోయింది.

చివరికెలాగో సుకుమార్ బలవంతంచేసి, స్వర్ణ సహాయంతో మెల్లగా నడిపించి బయటకు తెచ్చాడు

సురేఖ వద్దు నేను యెల్లాగో హాస్టలుకు వెళ్లిపోతానంటున్నా వినకుండా, కొంచెం బలవంతంగానే ఓ రిక్షాను పిలిచి, అందులో ఇద్దర్నీ కూర్చోమని చెప్పి, హెల్త్ సెంటరుకు పోనివ్వమని చెప్పాడు.

వెనక తనూ తన బుల్లెట్‌మీద వెళ్లాడు

## సురేఖా సుకుమార్

[24 వ పేజీ తరువాయి]

లేడీ డాక్టరు సురేఖ కాలిని పరీక్షచేసి అదేదో కాలి నరం బెణికిందంటూ ఓ ఇంజక్షను యిచ్చి, నొప్పి తగ్గడానికి మాత్రలు యిచ్చింది మళ్లీ మరుసటిరోజు వచ్చి ఇంజక్షను చేయించుకోమంది.

సుకుమార్ సురేఖను, స్వర్ణను హాస్టలు గేటు వరకు దింపి, వాళ్ళు మేము యిస్తామన్నా వినకుండా రిక్షావాడికి తనే డబ్బులిచ్చి పంపేసి, మరుసటిరోజు వస్తానని చెప్పి వెళ్లిపోయాడు.

ఆరోజు రాత్రి సురేఖ కాలి బాధ యెలా వుందో అన్న ఆలోచనల్తోనే గడిచిపోయింది మాటిమాటికీ తను సురేఖను పొదివిపట్టుకున్న దృశ్యమే కళ్లముందు కన్పిస్తూంది. బాధతో కళ్ళు మూసుకున్న సురేఖ అందమైన మొహం జ్ఞాపకం రాసాగింది. అప్రయత్నంగానే తన రెండు అరచేతుల్ని ఆప్యాయంగా తడుముకోని సున్నితంగా ముద్దుపెట్టుకున్నాడు

సురేఖకు కాలి బాధకన్నా సుకుమార్ ప్రవర్తనే బాధాకరంగా అన్పించి ఆ రాత్రి నిద్రరాలేదు అసలు ఆ వార్త మరుసటిరోజుకు యెలా ప్రచారమవుతుందోనని ఆందోళనపడింది

అనుకున్న విధంగానే మరుసటిరోజు తెల్లవారి తొమ్మిదయ్యేసరికి, సురేఖ కాలి సంగతి, సుకుమార్ సేవ సంగతి చిలవలుపలువలుగా యింకాస్త ఊహల్తో అందమైన కథగా ప్రచారంలోకి వచ్చేసింది.

సురేఖ కాలి నొప్పి వున్నన్నాళ్ళూ సుకుమార్ రెండుపూటలా వచ్చి పరామర్శించిపోయేవాడు

తర్వాత సురేఖ కాలు బాగా అయిపోయినా, సుకుమార్ సురేఖకోసం రావడం మానలేదు విజిటర్స్ డే వున్నప్పుడంతా వచ్చేవాడు అలా సుకుమార్ రావడం యిష్టంలేకపోయినా మొహమాటానికి ఏమీ అనలేకపోయింది

పుంచేస్తాను! సామాన్య మానిసికి వంటిల్లో కాస్త చెత్తా ఆరోగ్యాన్నిస్తాయని యిలా కాలక్షేపం చేస్తుంటాను,

ఆంధ్ర సంస్కృతి, ప్రాచీన చరిత్రలో స్త్రీకి నేటి సమాజంలో స్త్రీకి ఎంత ప్రాముఖ్యముందో సెలవిస్తారా?

★ అప్పుడూ ఇప్పుడూ కూడా—ఈ సంఘంలో స్త్రీకి పురుషుడు యిచ్చిన, ఇస్తూన్న ప్రాముఖ్యమే - న్యాయంగా చెలామణీ అవుతోంది!

ఎ. వి ఆర్ — విశాఖపట్నం

మీరు చాలా అందంగా వుంటారని చాలా మంది చెప్పారు. నేను మీ యింటికి రావచ్చా? నేను పదవ తరగతి చదువుతున్నాను అర్హురాలనా కానా?

★ 'గాత్రానికి గాడిద అందానికి ఒంటె' సరైతే అందానికి నన్నూ చెప్పుకోండి! పదవ తరగతికీ నన్ను చూడడానికీ సంబంధం లేదు గాని — చెప్పివస్తే దడునుకోకుండా వెడతానంతే!!

కె. ఎస్. ఆర్. — హైదరాబాదు.

మగవాడు వయస్సులో తనకన్న పెద్దదయిన ఆడదాన్ని పెళ్ళాడితే సంఘం, పెద్దలు హర్షించరెందుకు?

★ కొన్నాళ్ళు పోయాక చేసుకున్నవాడే హర్షించడు కనుక! స్త్రీ వయస్సు త్వరగా పెరుగుతుంది బాధ్యతలవల్ల...అందుకే త్వరగా ముసలిదై పోయినట్టు కన్పిస్తుంది; అందుకే వయస్సులో చిన్నదాన్ని చేసుకోడం — ఒక ఆచారంగా పెట్టారంతే—

టి. ఎస్. ఎస్. ఎమ్. — కరీంనగరు

వరకట్నం నిషేధించాలనే స్త్రీలే తను ...డుకులకు కట్నం బాగా రావాలంటున్నారు..

★ కొడుకులకి నాలుక లేదా — అభ్యంతరం చెప్పడానికి! సంపాదనకి ఉపక్రమించని పుత్రరత్నాలు పెళ్ళికి సిద్ధపడ్డంలో ఎంత అర్థం లేదో—కట్నం మాట ఆడవారి మీదికి నెట్టేయడంలోనూ — అంతే అర్థంలేదు.

కె. పి. ఆర్. — రాయగడ

మగవాళ్ళకంటె రెండాకులు ఎక్కువ చదివిన స్త్రీని పెళ్ళి చేసుకుంటే ఆ స్త్రీ గర్వముతో భర్తకదా అని కొంచెమైన గౌరవం యివ్వని...

★ నీ బాధ అర్థం అయింది సోదరా, ఎందుకొచ్చిన బాధ. అన అక్షరాలు రాని స్త్రీని చూసి పెళ్ళాడు (అక్షరాలెలాగా రాలేదన్న కసికొద్దీ కాల్చుకుతినకలదు!)

---

కానీ అతనొచ్చినప్పుడు ఏమీ మాట్లాడేది కాదు.

సుకుమారే ఆ విషయం ఈ విషయం చెప్పి తనే మాట్లాడేవాడు. పైకి వ్యక్తపరచకపోయినా సుకుమార్ అలా రావడం, మాట్లాడ్డం ఇష్టమే సురేఖకు

తను ఏం మాట్లాడినా ఏవిధమైన ఎంకరేజ్ మెంట్ ఇవ్వక బుద్ధావతారంలా కూర్చునే సురేఖ ఏమాత్రం అర్థంఅయ్యేదికాదు సుకుమార్‌కు ఇంతవరకు అమ్మాయిలు తన ముందు వాగుపోతూ గంటలకు గంటలే తనతో మాట్లాడ్డం తెలుసు కానీ విచిత్రం యిప్పుడు సురేఖ ముందు తను వాగుడుకాయ అయిపోతున్నాడు ఒక్కోసారి సురేఖ ప్రవర్తనకు చాల విసుక్కునేవాడు

"ఛస్! ఈ అమ్మాయికోసం నేనేమిటీ ఇలా అయిపోవడం? తను కావాలనుకుంటే తన చిర్నవ్వుకోసం ఆరాటపడే అందమైన అమ్మాయిలు చాలమందే వున్నారు. అయినా అదేమిటో సురేఖను చూస్తూవుంటే తనను తాను మర్చిపోతాడు ఎంత నిగ్రహంగా వుండాలనుకున్నా తనకు తెలియకుండానే గుండె వడివడిగా కొట్టుకుంటుంది అనవసరంగా అరచేతుల్లో చిరుచెమట పడుతుంది బహూశా ప్రేమంటే ఇదేనేమొ! ఇంతకుముందు యెంతమంది అమ్మాయిల్ని చూసినా, మాట్లాడినా యెప్పుడూ ఇలా ఫీలవలేదు అంటే ... తను సురేఖను ప్రేమిస్తున్నాడా?! మరి సురేఖనో!.. ఈసారి ఏమైనాసరే ఆమె అభిప్రాయం కనుక్కోవాలి"

ఈసారి ఈసారి అనుకుంటూనే యింకో రెండు నెలలు గడిచిపోయాయి

ఫైనల్‌టర్మ్ పరీక్షలు దగ్గరపడ్తున్నాయి

సురేఖ, రాణి, సుజాత కష్టపడి చదువుతున్నారు

ఎన్నడూలేనిది సుకుమార్ కూడ కుదురుగా పుస్తకం పట్టుకొని చదవడం మొదలుపెట్టాడు.

పరీక్షలు అయిపోయాయి.

అనుకున్నదానికంటే బాగానే వ్రాశారు అందరూ.

మరుసటిరోజ ప్రొద్దున్నే వూరి కెళ్ళిపోవాలనుకుంది సురేఖ

ఆరోజు సాయంత్రం ఆరుగంటల ట్రయినుకు వెళ్ళిపోయారు సుజా, రాణీలు.

మధ్యాహ్నం మూడుగంటలకు వచ్చాడు సుకుమార్.

మోటారు సైకిలు శబ్దం వింటూనే సామాన్లు సర్దుకుంటున్న రాణి చిన్నగా నవ్వింది

"సురేఖా! మీ హీరోగారు వచ్చేసినట్లున్నారు" అంటూ

యిప్పుడు సుకుమార్ వస్తే అది సురేఖ కోసమేనని అందరికీ తెలుసు.

సురేఖ కూడ చిన్నగా నవ్వేసి, చెప్పులు వేసుకొని క్రిందకు వచ్చింది

ఇద్దరూ వెళ్ళి విజిటర్స్ హాల్లో కూర్చున్నారు

సురేఖ ఎప్పటిమాదిరే చేతివేళ్ళవైపు చూసుకుంటూ కూర్చుంది.

సుకుమార్ ఏదేదో మాట్లాడాలనుకుని వచ్చాడు కాని ఏం మాట్లాడాలో తెలియడంలేదు

తను మాట్లాడకపోతే సురేఖ కూడ మాట్లాడకుండా తన చేతివ్రేళ్ళు గోళ్ళ అందాన్ని చూసుకుంటూ ఎంతసేపయినా కూర్చోగలదని తెలుసు సుకుమార్‌కు

చివరికి మెల్లగా తనే అడిగాడు

"రేపు వెళ్ళిపోతారనుకుంటాను."

"అవును!"

"యింకో రెండు నెలలవరకు మనం యిలా కలుసుకోవడం, మాట్లాడుకోవడం పడదుకదూ!"

"అవును!" యీసారి చిన్నగా నవ్వేసింది సురేఖ

"మీరేం అపార్థం చేసుకోకపోతే ఒక్క మనవి."

"ఏమిటి?"

"మీ అడ్రసు యివ్వండి. నేను లెటర్సు వ్రాస్తాను — మీకేం అభ్యంతరం లేకపోతేనే."

"అబ్బే! నాకు అభ్యంతరం ఏం లేదు అందులో తప్పూ లేదు పోతే మీకూ తెలిసే వుంటుంది మనకంటే ఓ తరం ముందు పుట్టిన మన అమ్మావాళ్లకు యిది నచ్చదు పైగా నా పేరు మీదంటూ వుత్తరాలు వస్తే ముందు తనే తీసి చదువుతుంది. ఒకళ్ల వుత్తరాలు చదవడం మ్యానర్స్ కాదని తెలిసినా కూతురి విషయంలో తల్లి అల్లాంటి పాటింపులు పాటించదు ఇక దాంతో "ఎవరు?. ఏమిటీ?" అంటూ సవాలక్ష ప్రశ్నలు బయలుదేరుతాయి అందుకోసం అడ్రసు యివ్వలేను ఇవ్వనందుకు ఏం అనుకోవద్దండి"

ఎప్పుడూ నాల్గయిదు పదాలకంటే ఎక్కువగా మాట్లాడని సురేఖ అంత పెద్ద లెక్చరిచ్చేసరికి యింకేం అడగగలడు?...

కొద్దిసేపు మౌనంగా వుండి అడిగాడు

"సురేఖా! మిమ్మల్ని ఒక మాటడగనా"

"అడగండి."

"మీకు... మీకు అభ్యంతరం లేకపోతే మిమ్మల్ని నేను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను."

ఈ రోజు అల్లాంటి టాపిక్కే ఏదో వస్తుందని వూహించిన సురేఖ అసలేమీ తెలియనిదానిలా చక్రాల్లాంటి కళ్లను ఎత్తి గుండ్రంగా తిప్పి సుకుమార్ కేసి చూసింది ఆశ్చర్యంగా

ఆ కళ్లను చూస్తూ మైమరచిపోయాడు సుకుమార్.

"నిజం సురేఖా! మిమ్మల్ని పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను."

"అది జరగదులెండి."

"అదేం ?! . మీకు నేనంటే యిష్టం లేదా ?" భయపడిపోతూ అడిగాడు.

"యిష్టాయిష్టాల సంగతి ఎందుకులెండి. మీరు డబ్బు గలవాళ్లు మాకు అంత డబ్బు లేదు మీక్కావలసిన కట్నకానుకలు భరించే శక్తి మా అమ్మకు లేదు."

బాధగా చూశాడు సుకుమార్.

"ఎంత తేలిగ్గా అంచనా వెయ్యగలిగారు సురేఖా ! ఈ క్షణం వున్నపళాన వస్తే మిమ్మల్ని తీసికెళ్లి రిజిష్టరు పెళ్లి చేసేసుకుంటాను." ఆవేశంగా అన్నాడు

ఫక్కున నవ్వింది సురేఖ.

సురేఖ అంత యిదిగా నవ్వడం ఎప్పుడూ చూడని సుకుమార్ ముగ్ధుడయిపోయాడు.

"మీరు నమ్మడంలేదేమో ! నిజంగానే నా మనస్సాక్షిగా చెప్తున్నాను." చిన్నబుచ్చుకున్నట్లు చెప్పాడు.

"అబ్బే ! నాకు మీమీద నమ్మకం లేకకాదు. మీ నాన్నగారో... ఆయన ఒప్పుకుంటారా? అని."

"ఒప్పుకుంటే సరి, ఒప్పుకోకపోయినా నాకేం బాధలేదు. నా భార్యను నేను పోషించుకోగలను."

"అయితే నాకు అభ్యంతరం ఏం లేదు. పోతే నా తరఫున వున్నది మా అమ్మ ఒక్కతే. ముందు చెప్తే అసలు ఒప్పుకోదు. అందుకోసం పెళ్లయ్యాక ఒకేసారి చెప్తాను."

సురేఖ ధైర్యానికి ముందు ఆశ్చర్యపోయినా మెచ్చుకున్నాడు సుకుమార్.

"సరే ! యిక లేద్దామా ?!... ముందు మీరు మీ నాన్నకు యిష్టమవునో కాదో తెలుసుకోండి."

"అల్లాగే ! ఈ రెండు నెలల్లో మీరు నన్ను మర్చిపోరుకదూ !" తహతహగా సురేఖ కళ్ళల్లోకి చూశాడు సుకుమార్.

"అల్లాంటిదేమన్నా జరిగితే మీవైపునుండే జరగాలి వస్తాను."

లోపలికి వెళ్లిపోయింది సురేఖ.

మరుసటిరోజు బస్సు స్టాపులో సురేఖ దగ్గరే గడిపాడు సుకుమార్.

బస్సు కదిలేంతవరకు అక్కడే, బస్సు కంటికి కన్పించనంతదూరం వెళ్లిపోయాక చిన్నగా నిట్టూర్చి, వెళ్లి మోటారుసైకిలు స్టార్టు చేశాడు.

ఇంటికి వెళ్తూనే సుకుమార్ పెళ్లి ప్రస్తావన తీసుకురాకముందే శేఖరంగారు చెప్పారు.

"ఒరేయ్ ! నీకు మీ అమ్మ ఏమైనా చెప్పిందా ?"

"లేదు నాన్నా !"

"అది ఏమాటయినా యెప్పుడు చెప్పిందని ఇప్పుడు యిది చెప్పడానికి ? ... సర్లే ! అసలు విషయం రేపు నీకు పెళ్లిచూపులు. అంటే ఆ అమ్మాయిక్కూడ. లక్షన్నర కట్నం. పిల్ల కూడ బాగానే వుంటుందిట. అసలు సంబంధం పూర్తిగా సెటిలయిపోయినట్లే అనుకో. పోతే ఈ లాంఛనాలు వున్నాయి కదా వాళ్ల

# సురేఖా సుకుమార్

ముచ్చటకోసం. ." శేఖరంగారు ఇంకా చెప్తూనే వున్నారు.

సుకుమార్ చెప్పేశాడు.

"నాకు ఆ పెళ్లి ఇష్టంలేదు నాన్నా !"

సుకుమార్ ఊహించినట్లు శేఖరంగారు ఉలిక్కిపడలేదు. కోపంతో విరుచుకుపడనూలేదు.

నింపాదిగా కాస్త హేళన ధ్వనించే కంఠంతో అన్నారు.

"ఎందుకు ? ... ఎందుకు యిష్టం లేదోయ్ ? ! ... ఎవరినయినా కాలేజీ అమ్మాయిని ప్రేమించానంటావా ఏమిటి ?"

"అవును నాన్నా ! నాకు జూనియరు ప్రీవియస్ యం. యస్సీ. చదువుతోంది."

"సర్లే ! ఆ డిగ్రీల సంగతి నాకెందుకుగానీ మనకు ఏపాటి కట్నం యివ్వగలరు ?"

"ఆ అమ్మాయికి తల్లి మాత్రమే వుందట కట్నం యిచ్చేపాటి ఆస్తిపాస్తులేం లేవుట."

బళ్లున నవ్వేశారు.

"ఆవిడ చెప్పింది. నువ్వు నమ్మేశావు. చాల గొప్పవనే ... సర్లే ! ఇంతవరకు ప్రేమించింది చాలుగాని నేను చెప్పిన అమ్మాయిని పెళ్లి చేసుకోని సుఖపడు." వెళ్లిపోబోయారు.

"లేదు నాన్నా ! మీరేమన్నా సరే నేను ఆ అమ్మాయిని తప్ప ఇంకో అమ్మాయిని పెళ్లి చేసుకోను. అంతే !" అక్కణ్నుండి వడివడిగా వెళ్లిపోయాడు సుకుమార్.

వెళ్లిపోతున్న కొడుకునే చూస్తుండిపోయారు.

దాదాపు మూణ్నెల్ల తర్వాత వున్నట్లుండి ఇంటిముందు టాక్సీ ఆగేసరికి బయటికి వచ్చి చూశారు శేఖరంగారు.

సుకుమార్ !... సుకుమార్‌తోబాటు ఎవరో అమ్మాయి !... ఆ అమ్మాయిని ఎక్కడో చూసిన గుర్తు ... ఎక్కడో ? ... జ్ఞాపకం తెచ్చుకుంటున్నంతలో ఇద్దరూ వచ్చి తన కాళ్లకు మొక్కారు

"ఆశీర్వదించండి నాన్నా !" అన్నాడు సుకుమార్.

ఏమని ఆశీర్వదించగలడు ? !

"నువ్వు ... నువ్వు..." ఏదో గుర్తుకు తెచ్చుకుంటున్నాడిలా సురేఖనే చూడసాగాడు

"నేను ... నేనే మామయ్యా ! సురేఖారాణిని! మీ రాజేశ్వరమ్మ కూతుర్ని. నీ మేనకోడల్ని !" తొణక్కుండా జవాబు చెప్పింది సురేఖ.

శేఖరంగారితోబాటు సుకుమార్ కూడ ఆశ్చర్యపోయాడు.

* * *

ఇంట్లో రాజేశ్వరమ్మ కూడ ఆశ్చర్యపోయింది

ఎప్పుడూ మౌనంగా, ముభావంగా, అమాయకంగా వుండే సురేఖలో ఇంత తెగింపూ, ఎప్పుడో అన్న మాటమీద అంత జ్ఞాపకం పెట్టుకోని పని సాధించడం — నిజంగానే ఆశ్చర్యపోయింది.

సురేఖ హాస్టలు నుండి వ్రాసిన ఉత్తరం యింకా చేతుల్లోనే వుంది

అమ్మకు,

నమస్కరించి నీ సురేఖ వ్రాయునది ఈ విషయం చదివాక నేను చేసిన పనికి నీవు కోపగించుకుంటావో, అభినందిస్తావో ఊహించలేకుండా వున్నాను. ఏమైనా నేను వ్రాయబోయే విషయాన్ని ఓపిగ్గా చదువుతావని ఆశిస్తాను.

సుకుమార్ మీ అన్నయ్య శేఖరంగారి కుమారుడు. ఒకప్పుడు నన్ను చేసుకొమ్మని అడిగితే ఏదం కానీ కట్నం ఇవ్వలేమని హాస్యాస్పదంగా తీసేసిన మీ అన్నయ్య కొడుకు ఇక్కడే యూనివర్సిటీలో చదువుతున్నాడు. అతనంటే ముందు నాకేవిధమైన అభిప్రాయమూ వుండేది కాదు. కానీ అతడ్ని చూస్తూనే కొద్దిగాపోల్చుకున్నాను మావయ్య పోలికలు అతనిలో ఎక్కువగా వున్నందుకు. పైగా మాటల సందర్భంలో వాళ్ల వూరి పేరూ, నాన్నగారి పేరూ తెలుసుకుంటూనే నా అనుమానం నిజమయ్యింది. పైగా అతడు నామీద కొద్ది కొద్దిగా యింటరెస్టు చూపిస్తూ వుంటే దానికి దోహదం చేస్తూ వచ్చాను చివరికి నేను శలవులకు యింటికి వచ్చేముందు నన్ను పెళ్లి చేసుకుంటానన్నాడు. నేను మాత్రం ఎవరో అతనికి తెలియకుండా చాల జాగ్రత్త పడ్డాను. మేము కట్నం యివ్వలేమని ఖచ్చితంగా చెప్పేసినా, అతను నేనే కావాలని పట్టుబట్టాడు. ముందు ఏదో సరదాకని తీసేసినా అతడు నిజంగానే నన్ను గాఢంగా ప్రేమిస్తుంటే ఏం బాగు ?... అందులో ఎవరో కాదు. స్వంత మేనమామ కొడుకే. అందుకోసమే ఒప్పుకున్నాను. ఈ రోజు రిజిష్ట్రారాఫీసులో పెళ్లి. పెళ్లయ్యాక మీ అన్నయ్య — మా మావయ్య యింటికి వెళ్లడం — ఏ విధమైన సత్కారం లభించినా నేను ఆ యింటి కోడలినేకదా !... నీకు ముందు ఎందుకు తెలపలేదంటావేమో ?... చెప్తే లేనిపోని రభస అవుతుందని భయపడ్డాను. నేను ఎవరో కాని వాణ్ణే చేసుకుంటే నువ్వు బాధపడాలి కాని నీకు యిష్టమైన మీ అన్నయ్య కొడుకే అయినప్పుడు యిక కోపగించుకోవనుకుంటాను. మావగారింటి నుండి నేరుగా మనింటికే వస్తాను

నీ ముద్దుల కూతురు,

"సురేఖ"

సురేఖ వచ్చేవరకు వుందామని ఎంత నిగ్రహించుకున్నా వుండలేకపోయింది. వెంటనేబస్సెక్కి అన్నయ్య వూరికి బయల్దేరింది రాజేశ్వరమ్మ.

"రా రా ! ఫర్వాలేదు నీ కూతురు. . ఆహా నా కోడలు !.. నేనేనంటే నాకంటే మించిపోయింది " అంటూ ఆహ్వానించారు శేఖరంగారు చెల్లెల్ని

కొద్దిగా స్థిమితపడి చుట్టూ చూస్తున్న రాజేశ్వరమ్మ, కూతురు దగ్గరకు రాగానే ఆప్యాయంగా హృదయానికి హత్తుకుంది .

సుకుమార్‌ను సంతోషంగా చూసింది

ఆ రోజు రాత్రి "నిజంగా నువ్వు చాల గట్టిదానివి సురేఖా ! మనసులో యింత పెద్ద ప్లాను పెట్టుకోని పైకి ఎంత బెట్టు చూపించేదానవు " అన్నాడు సుకుమార్, తన చేతుల్లో గువ్వలా ఒదిగిపోతున్న సురేఖను మరింత గట్టిగా హృదయానికి హత్తుకుంటూ